తపస్య మాసము 15.01.2018

# తపస్య - 3

**1. స్వమానము** – నేను బాబా సమానంగా స్వరాజ్య అధికారి ఆత్మను.

– బాబా మనకు ఎప్పుడూ స్వరాజ్య అధికారులుగా అవ్వమని ప్రేరణ ఇస్తూ ఉంటారు. ఇదే మన ప్రథమ అధ్యాయము. ఎవరి పునాది అయితే దీనితో గట్టిగా ఉంటుందో వారే వ్యర్థ విషయాల నుండి సంపూర్ణ ముక్తులు అవుతారు. మరి రండి, మనమంతా మన స్వరాజ్య ఆసనంపై ఆసీనులవుదాము ఎందుకంటే అన్ని కర్మేంద్రియాలు అనే కర్మచారులు మన ఆర్డర్‌పై నడిచినప్పుడే మనం సింహాసనంపై కూర్చోగలము, లేకపోతే లేదు.

**2. యోగాభ్యాసం** –

1. ఈ నషాను పెంచుకోండి – నేను స్వరాజ్య అధికారిని... రాజును... ఈ దేహానికి యజమానిని... అన్ని సూక్ష్మ మరియు స్థూల కర్మేంద్రియాలు నా కర్మచారులు... నేను ఎలా ఆదేశం ఇస్తానో అవి అలాగే చేస్తున్నాయి... నేను బాబా శ్రీమతం అనుసారంగా కర్మేంద్రియాలతో కార్యం చేయిస్తున్నాను, అవి అలాగే చేస్తున్నాయి...
2. బ్రహ్మాబాబా రోజూ తమ స్వరాజ్య దర్బారును ఏర్పాటు చేసుకునేవారు. ఒక్కొక్క కర్మేంద్రియంతో మాట్లాడేవారు, వాటికి ఆదేశాలను ఇచ్చేవారు, అవి చేసే పనులను సమీక్షించేవారు... అలాగే మనం కూడా రోజూ అమృతవేళ మరియు రాత్రి సమయంలో మన స్వరాజ్య దర్బారును ఏర్పాటు చేసుకుందాము... అమృతవేళ వాటికి పని అప్పజెప్పి రాత్రి సమయంలో అవి సరిగ్గా చేసాయా లేదా అని పరిశీలించుకుందాము...
3. బ్రహ్మాబాబా ప్రారంభంలో “నేను ఆత్మను, నేను ఆత్మను” అన్న స్మృతిలో ఉండేవారు. ఈ అభ్యాసమే వారిని సహజంగా స్వరాజ్య అధికారులుగా చేసింది... మనం కూడా ఈ అభ్యాసాన్ని మనలో పక్కాగా నింపుకుందాము.

**3. ధారణ - వ్యర్థ సంకల్పము మరియు వ్యర్థ సమయము నుండి ముక్తి**

– బాబా పదే పదే మనకు సంకల్పం మరియు సమయం యొక్క ఖజానాలను సఫలం చేసుకోమని ప్రేరణ ఇస్తూ ఉంటారు. సంగమంలో మనకు లభించిన ఈ అమూల్యమైన ఖజానాలను ఒకవేళ మనం వ్యర్థంగా పోగొట్టుకుంటే దీని ఫలితాన్ని మనం అనుభవించవలసిందే. కనుక పరమ సద్గురువుని ఆజ్ఞను పాటిద్దాం, వ్యర్థం నుండి స్వయాన్ని పూర్తిగా ముక్తులుగా చేసుకుందాం.

**4. చింతన - వ్యర్థం యొక్క సంపూర్ణ ఆహుతి**

– ఎక్కడెక్కడ నాలో వ్యర్థం ఇంకా జీవించి ఉంది?
– వ్యర్థం నాలో ఇంకా జీవించి ఉండటానికి కారణాలు ఏమిటి?
– వ్యర్థం వలన నాకు కలుగుతున్న నష్టాలు ఏమిటి?
– వ్యర్థాన్ని సంపూర్ణంగా ఆహుతి చెయ్యాలంటే ఏమి చెయ్యాలి?

**5. స్వరాజ్యాధికారుల కొరకు** – ప్రియమైన స్వరాజ్యాధికారులారా! ప్రియమైన బాబా మనల్ని వ్యర్థం నుండి సంపూర్ణంగా ముక్తులుగా చూడాలని అనుకుంటున్నారు. వాస్తవానికి వ్యర్థము అన్నదే నెగెటివ్ పదము, ఇది నష్టానికి ప్రతీక. మనమైతే మన సర్వ ఖజానాలను సఫలం చేసుకోవాలి, జమ ఖాతాను ఎంతగా పెంచుకోవాలంటే పూర్తి కల్పంలో మనం దేవతగా అవ్వాలి, లేవత(తీసుకునేవారు)గా కాదు. కనుక, ఓ మహాత్ములారా! లేవండి, వ్యర్థం నుండి సమర్థం వైపుకు పదండి.